మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల
గురువారం | 22 | అక్టోబర్ | 2026 | పేజీలు 7 | www.manamepaper.com



2లో..

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### వారి సేవలు స్ఫూర్తిదాయకం

### కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌష్ ఆలం

ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఐఏఎస్, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.

– కరీంనగర్ అక్టోబర్ 21 (మనం బ్యూరో )

# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




వివరాలు 2లో..



# సప్త వ్యసనాలు రాక్షస ప్రవృత్తుల అంతమే దసరా పండుగ సందేశం

2లో..

- చెడుపై మంచి సాధించిన విజయమే దసరా
- మంత్రి వివేక్ వెంకటస్వామి

సప్త వ్యసనాలు రాక్షస ప్రవృత్తుల అంతమే దసరా పండుగ సందేశమని రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం సింగరేణి యాజమాన్యం మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి పాఠశాల మైదానంలో దసరా ఉత్సవాలను ఎంతో వైభవంగా, ఐక్యతా, శోభతో నిర్వహించింది.

**మందమర్రి, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** ఈ వేడుకలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి, శ్రీమతి సరోజా వివేక్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేడుకల ప్రారంభానికి ముందు వారు వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దుర్గామాత విగ్రహాన్ని పల్లకిలో వెంకటేశ్వర ఆలయం నుంచి పాఠశాల మైదానములోకి ఊరేగింపుగా మైదానంలోని సప్త వ్యసనాల విగ్రహం వద్దకు చేరుకొన్నారు. పూజలు నిర్వహించి, మైదానంలో ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు.



వివరాలు 2లో..

# ఎడారిగా మారిన మానేరు వాగు పరివాహకం..!

### చెక్‌డ్యామ్ కూలిందా..? కూల్చారా..? ఇప్పటికీ తేలని ఫోరెన్సిక్ మిస్టరీ..!

### 11 నెలలుగా తాత్కాలిక మరమ్మతులపై ప్రభుత్వ నిర్లక్ష్యం

### ఎల్‌నినో ప్రభావంతో నీటి కష్టాల భయం

**జమ్మికుంట, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** జమ్మికుంట మండలం తనుగుల చెక్‌డ్యామ్ కూలిపోయి 11 నెలలు గడుస్తున్నా ఘటన వెనుక అసలు కారణం తేలకపోవడం.. మరోవైపు కూలిన ప్రాంతంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలు.. ఇంకోవైపు ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే నీటి కొరత మరింత తీవ్రమవుతుందన్న ఆందోళనలు.. వెరసి మానేరు వాగు పరివాహక ప్రాంతంలో నీటి భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

( మొదటి పేజీ తరువాయి )

అనంతరం అడిషనల్ డీసీపీ వెంకటరమణ విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల నామావళిని చదివి వినిపించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. జిల్లా యంత్రాంగానికి పోలీస్ శాఖ వెన్నెముక వంటిదని, శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. అమరవీ-రుల కుటుంబాలకు, వారి పిల్లల విద్యాభివృద్ధి, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, దేశ సమగ్రత, అంతర్గత భద్రత, ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అమరవీరుల త్యాగాలు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు అంకితభావంతో సేవలందించడమే వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉ ంటాయని పేర్కొన్నారు. అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం వారికి అందాల్సిన నష్టపరిహారాలను పూర్తి స్థాయిలో అందేలా చూస్తామన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 21 నుంచి 31 వరకు కమిషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, లఘు చిత్రాల పోటీలు, విద్యార్థులు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొని పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

మంచిర్యాల,అక్టోబర్ 21 (మనం ప్రతినిధి) : సమాజంలో శాంతి, సామరస్యం నెలకొల్పడంతో పాటు ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలకు కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసులు 24 గంటల పాటు విధులు నిర్వహిస్తూ, అవసరమైన సందర్భాలలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్నారని, పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. దేశ సరిహద్దుల పరిరక్షణలో సైన్యం, నావికాదళం, వైమానిక దళం కీలక పాత్ర పోషిస్తుండగా, దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతను పోలీసులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతి భద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యతలని తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో శాంతి సామరస్యాలు నెలకొన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, పోలీసు శాఖ నిరంతర కృషి, అంకితభావం వల్ల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించగలుగుతున్నారని తెలిపారు. పోలీసు విధులు సవాళ్లతో కూడుకున్నవని, ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రజలు తమ బాధ్యతను గుర్తించి చట్టాలను, నిబంధనలను పాటించాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. సామాజిక బాధ్యత, పౌర స్పృహతో నిబంధనలు పాటించడం ద్వారా సమాజంలో సమస్యలను తగ్గించి, మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. పోలీసు శాఖకు ప్రజలు సహకరించడం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని, తద్వారా అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న భారత సరిహద్దు గస్తీ విధులలో ఉన్న సిఆర్‌పిఎఫ్ బృందంపై శత్రు బలగాలు ఆకస్మిక దాడి చేయగా, మన జవాన్లు వీరోచితంగా పోరాడి వీరమరణం పొందారని, ఆ చారిత్రక ఘటన స్ఫూర్తితోనే దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఈ రోజున పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని అమరవీరుల స్మారకంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. . రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రతా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం, ప్రజల ప్రాణ, ఆస్తులకు రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సప్త వ్యసనాలు రాక్షస ప్రవృత్తుల అంతమే దసరా పండుగ సందేశం

( మొదటి పేజీ తరువాయి )

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ దసరా పండుగ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదనీ, అది చెడుపై మంచి సాధించిన విజయానికి మరియు సమాజంలో ఐక్యతకు ప్రతీక. మానవాళిలో ఉన్న సప్త వ్యసనాలు అనే రాక్షస ప్రవృత్తులను అంతం చేసి, ధర్మాన్ని, సన్మార్గాన్ని అనుసరించాలనే గొప్ప సందేశాన్ని ఈ ఉత్సవాలు మనకు అందిస్తాయన్నారు. సింగరేణి యాజమాన్యం మందమర్రి ఏరియాలో ఈ పండుగను ఇంత గొప్పగా నిర్వహించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణను మంత్రి అభినందించారు. కంటికి ఇంపుగా నిలిచే రంగురంగుల బాణసంచా, సప్త వ్యసనాల రాక్షస దహనం, ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు పండుగ శోభను మరింత పెంచాయని కొనియాడారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఏఐటియుసి అధ్యక్షులు సీతారామయ్య మాట్లాడుతూ వేలాదిగా తరలివచ్చిన సింగరేణి ఉద్యోగులు, అధికారులు, మందమర్రి ఏరియా ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. భేదాభిప్రాయాలు లేకుండా ఐక్యత తో చిన్న, పెద్ద, హోదా అనే తారతమ్యాలు లేకుండా, చిన్నారులతో సహా కుటుంబ సమేతంగా ప్రజలందరూ కలిసికట్టుగా ఈ వేడుకల్లో పాలుపంచుకోవడం ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా, కార్మికుల, స్థానిక ప్రజల సంక్షేమం, సంస్కృతి -సాంప్రదాయాల పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి, అలాగే రంగు రంగుల కాంతులను విరజిమ్ముతు, నాగసర్పం, దుబ్బ రాకెట్లు, మల్లె సంజరి, సూర్యచక్రం, గజ స్తంభం, జువ్వలదడి, గన్ రాకెట్, ఆకాశ దీపాలు, సప్త వ్యసనాల రాక్షసుని దాహనము ప్రజల్ని ఎంతగానో అలరించాయి. ప్రజల కేరింతల మధ్య కార్యక్రమం ఘనంగా జరగడం ఎంతో వన్నె తెచ్చిందని అన్నారు.

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ దసరా ఉత్సవాలను తిలకించడానికి సింగరేణి ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకులు, ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,వారి కుటుంబ సభ్యులు ఇన్ని వేల మంది రావడం ఎంతో సంతోషంగా ఉందని అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సంవత్సరం ప్రపంచంలో ఎల్ నినో పకృతి ప్రభావం వలన ఈ సంవత్సరం సరైన వర్షాలు లేక వచ్చే సంవత్సరం వరకు మంచినీటి కరువు ఉంటుందనీ, అలాగే ఎండలు ఎక్కువగా ఉండటం వలన కరెంటు కష్టాలు కూడా మొదలవుతాయా ని పేర్కొన్నారు. కాబట్టి అందరూ కూడా నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని ఎల్ నినో ప్రభావాన్ని కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి పనిచేసిన డిపార్ట్ మెంట్ల, వారందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఎస్ ఓ టు జి ఎం,జి ఎల్. ప్రసాద్, మందమర్రి జడ్జ్ శ్రీమతి నిరోషా, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ , సీఎం ఓ ఏ ఐ అధ్యక్షులు రమేష్, డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, సింగరేణి ఉన్నత అధికారులు, డి వై పి యంలు, సీనియర్ పి ఓ లు, గనుల సంక్షేమ అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎడారిగా మారిన మానేరు వాగు పరివాహకం..!

( మొదటి పేజీ తరువాయి )

ఒకప్పుడు నీటితో కళకళలాడిన తనుగుల మానేరు వాగు పరివాహక ప్రాంతం ప్రస్తుతం నీరు లేక వెలవెలబోతోంది. గత సంవత్సరం నవంబర్ 21న అర్ధరాత్రి సమయంలో చెక్‌డ్యామ్ కూలిపోవడంతో 11 నెలలుగా నీటిని నిల్వ చేసుకునే అవకాశం లేకుండా పోయిందనే ఆందోళన మానేరు వాగు సమీప గ్రామాల ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఇంతటి కీలకమైన సమస్యపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి నీటి నిల్వకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి ఉన్నప్పటికీ, తాత్కాలిక మరమ్మతుల విషయంలో జాప్యం ఎందుకు జరుగుతోందన్న ప్రశ్నలు బలంగా వినిపిస్తున్నాయి.

**నిల్వ చేయాల్సిన నీరు వృథా అవుతోందా..?**

చెక్‌డ్యామ్ కూలిన ప్రాంతంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టి నీటిని నిల్వ చేసుకునే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత నీటిపారుదల శాఖపై ఉంది. అయితే చెక్ డ్యాం కూలిపోయి 11 నెలలు అవుతున్నప్పటికీ పనులు ప్రారంభించడంలో జాప్యం జరుగుతోందన్న విమర్శలు స్థానిక రైతుల నుంచి వినిపిస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా నీటి వనరుల సంరక్షణ, చెక్‌డ్యామ్‌ల పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్న తరుణంలో మానేరు చెక్‌డ్యామ్ విషయంలో తీసుకుంటున్న చర్యలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**వేలాది ఎకరాల ఆయకట్టుపై ప్రభావం పడే ప్రమాదం...?**

జమ్మికుంట మండలం తనుగుల, ఓదెల మండలం గుంపుల గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్ ద్వారా గుంపుల, పోచంపల్లి, గంగ్రపల్లి, శంభునిపల్లి, తనుగుల గ్రామాల పరిధిలో సుమారు 2,000 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీటి ప్రయోజనం ఉంది. ఈ నేపథ్యంలో చెక్‌డ్యామ్ కూలిన ప్రాంతంలో నీటి నిల్వను పునరుద్ధరించకపోతే రైతుల సాగునీటి అవసరాలు, భూగర్భజలాల పరిస్థితిపై ఎలాంటి ప్రభావం పడుతుందోనన్న భయాందోళనలు ఆయా గ్రామాల ప్రజలు, రైతులలో నెలకొన్నాయి.

**అధికారుల నిర్లక్ష్యానికి బాధ్యులెవరు..?**

గత సంవత్సరం నవంబర్ 21న చెక్‌డ్యామ్ కూలిన ఘటనపై ఫోరెన్సిక్ పరీక్షల కోసం నమూనాలను సంబంధిత శాఖ అధికారులు సేకరించారు. సహజంగా కూలిందా, పేల్చివేశారా అన్నది శాస్త్రీయ ఆధారాలతో నిర్ధారిస్తామని అప్పట్లో అధికారులు పేర్కొన్నారు. అయితే ప్రస్తుత విచారణ స్థితి, నివేదిక సమర్పణ, తాత్కాలిక మరమ్మతులపై తాజా అధికారిక సమాచారం స్పష్టంగా అందుబాటులో లేదు. సుమారు రూ.23 కోట్ల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన చెక్‌డ్యామ్ దెబ్బతింటే దాని వెనుక కారణాలను వెలికితీయడం ఎంత ముఖ్యమో, ప్రజలకు ఉపయోగపడేలా నీటి నిల్వను పునరుద్ధరించడం కూడా అంతే ముఖ్యం. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తాత్కాలిక మరమ్మతులకు కార్యాచరణ ప్రకటించాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**ఫోరెన్సిక్ నివేదికపై స్పష్టత ఇవ్వాలి...**

కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా..? లేక ఇసుక మాఫియా తమ వ్యాపారానికి అడ్డంగా ఉందని కూల్చారో.. తెలియదు కానీ బాధ్యులు ఎవరైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. మానేరు ఎండిపోతుంటే పాలకులు, అధికారులు చూస్తూ ఉంటారా..? నీటి కొరత మరింత తీవ్రమయ్యేలోపు చర్యలు తీసుకుంటారా..? లేక ప్రజలు, రైతులు నీటి కోసం ఇబ్బందులు పడిన తర్వాతే మేల్కొంటారా..? అన్నది వేచి చూద్దాం..!

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళి



యైటింక్లయిన్ కాలనీ,మనం న్యూస్ అక్టోబర్ 21: పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బుధవారం గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్ ప్రసాదరావు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరుడుహకూరుసం బాపు సమాధికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ పోలీసుల అమరవీరుల త్యాగాలు మరువలేనివి, వెలకట్టలేనివి అని పోలీస్ అమవీరుల త్యాగం వృధా కాదు అని పోలీస్ అమరవీరులను స్మరించారు. ప్రాణాలను పణంగా పెట్టి ఎంతోమంది పోలీసులుహొహొప్రజలను కాపాడి విధినిర్వాహణలో అమరులయ్యారని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది క్యాండిల్స్ తో పోలీస్ అమరవీరుడు కురుసం బాపు సమాధి వద్ద నివాళులు అర్పించి, పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ప్రసాదరావు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోదావరిఖని 2 టౌన్ పివన్, పోలీస్ స్టేషన్ సిబ్బంది సుధాకర్ ఏఎస్ఐ, కానిస్టేబుల్స్ సిహెచ్ రాజయ్య, జె.వెంకటేష్, ఎన్.విశ్వనాథ్, సిహెచ్. రామచంద్రం, అఫ్రోజ్, మల్లేశ్వరి, శ్రీలత, అంజలి, హోంగార్డ్స్ శ్రీధర్, మల్లేష్ మరియు విజయమని లు పాల్గొన్నారు.

# జయ జయహే... మహిషాసుర మర్ధనీ..!

- మండల వ్యాప్తంగా విజయదశమి వేడుకలు
- మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చిన అమ్మవారు
- సొంతూళ్లకు చేరుకున్న జనం.. పల్లెల్లో నెలకొన్న సందడి
- ఘనంగా శమీ పూజలు..పాలపిట్ట దర్శనం
- అట్టహాసంగా రావణాసురుని దహనం



గంగాధర, అక్టోబర్ 21, ( మనం న్యూస్ ) : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచిన విజయ దశమి వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. మంగళవారం చివరి రోజు దుర్గ మాత మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉదయాన్నే లేచి ఇంటి ఇలవేలుపు దైవాలకు పూజలు నిర్వహించి, సమీప ఆలయాలకు, దుర్గామాత మండపాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లిన వాళ్లు కుటుంబసభ్యులతో తిరిగి రావడంతో గ్రామాలలో సందడి నెలకొంది. వాహనదారుల వాహనాలకు ఆలయాల అర్చకులతో పూజలు చేయగా, పోలీస్ స్టేషన్లో ఎస్సై. వంశీకృష్ణ భద్రత సిబ్బందితో కలిసి ఆయుధ పూజ, వాహనాల పూజలు ఘనంగా నిర్వహించారు. తదితర గ్రామాల్లో గ్రామ ప్రజలు డప్పు చప్పులతో ర్యాలీగా బయలుదేరి అర్చకులు, వేదపండితులు వేదమంత్రాలు పఠించగా శమీ వృక్షాలకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు శమీపూజ అనంతరం జమ్మిని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు అందించి ఆత్మీయతను చాటుకున్నారు. సాయంత్రం వేళలో గ్రామ ప్రజలు ఊరి పొలిమేరలలకు తరలి వెళ్లి పాలపిట్టను చూసి దర్శించుకున్నారు. రాముడు రావణున్ని వధించిన రోజు కూడా ఆశ్వయుజ దశమేనని పురాణాలు చెబుతున్నాయి. ఈరోజు దేవికి పూజ చేసి ఆశీర్వాదం పొంది రాముడు యుద్ధంలో రావణున్ని వధించి విజయం సాధిస్తాడు. దీనికి గుర్తుగా ఆయా గ్రామాలలో రావణదహనం కార్యక్రమాలను నిర్వహించారు. ఎప్పటికైనా చెడుపై మంచి విజయం సాధిస్తుందనే నమ్మకంతో దసరా రోజున రావణ దహనం చేశారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తుల దర్శనమిచ్చిన అమ్మవారి ఉత్సవాలు విజయదశమి రోజున రావణ దహనం కార్యక్రమంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారి విగ్రహాలను భక్తులు నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి సాగనంపారు. మండలంలోని ఉప్పరమల్యాల గ్రామంలో పూజారులు పెరంబదూర్ సురేంద్ర చార్యులు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి షావా ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. స్థానిక సర్పంచ్ ముద్దం నగేష్ దంపతులు స్వామివారికి నూతన వస్త్రాలను సమర్పించారు. అనంతరం శమీ వృక్షం పూజ కార్యక్రమంలో పాల్గొని శమీ వృక్షానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# గంగారంలో ఘనంగా రావణ వధ కార్యక్రమం



కాల్వ శ్రీరాంపూర్, అక్టోబర్ 17 (మనం న్యూస్) : కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణంలో దసరా పండుగను పురస్కరించుకుని రావణ వధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గరుడ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా రావణుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేకుల రఘు, మేడి అశోక్ గౌడ్, శ్రీ ప్రసన్న ఆంజనేయ ఆలయ చైర్మన్ ఈద మధుకర్ రెడ్డి, ఆలయ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మేడి దేవేందర్ గౌడ్, ముంజల శ్రీనివాస్, గుడ్ల నరేష్, మేడి తిరుపతి, మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి, గరుడ యూత్ సభ్యులు గర్వందుల శ్రీనివాస్, గర్వందుల శ్రీరాములు, గర్వందుల విష్ణువర్ధన్, గర్వందుల ప్రణయ్, దెబ్బెట నందు, తూడి రాకేష్ తదితరులు పాల్గొన్నారు. రావణ వధను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# అమరవీరుడు చేసిన త్యాగాలు చిరస్మరణీయం



మంథని అక్టోబర్21 (మనం న్యూస్) విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల భద్రత కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని మంథని ఎస్సై సందీప్ కుమార్ అన్నారు. పోలీస్ స్మారక దినోత్సవ సందర్భంగా విధ్యునిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులకు పెద్దపల్లి జిల్లా మంత్రి పోలీస్ అధికారులు సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు మంథని ఎస్సై సందీప్ కుమార్ ఆధ్వర్యంలో మంతిని పట్టణములోని అమరవీరుల స్మరకు స్థూపం వద్ద పోలీసులు పూలు సమర్పించి అమరవీరులకు సెల్యూట్ చేసి వారి త్యాగాలను స్మరించుకుంటూ అమరవీరుల స్ఫూర్తితో అంకితభావంతో సేవలందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రజల ప్రాణాలు ఆస్తుల రక్షణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

# టిఆర్ఎస్ మండల అధ్యక్షులుగా సురేష్



కాసిపేట, అక్టోబర్ 21(మనంన్యూస్)కాసిపేట మండల తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షులు గా సోదారి సురేష్, ప్రధాన కార్యదర్శి గా సిడాం గణపతి లను నియమిస్తూ, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కలువకుంట్ల కవిత ఉత్తర్వులు విడుదల చేశారు. తెలంగాణ జాగృతి లో, టిఆర్ఎస్ మండల ఇన్ చార్జ్ గా సురేష్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్, గణపతి లు మాట్లాడుతూ, ఎంతో నమ్మకం వుంచి, పార్టీ అధ్యక్షులు గా నియామకానికి సహకరించిన జిల్లా నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకత్వానికి అభినందనలు తెలియచేసుకుంటున్నానని స్పష్టం చేశారు.

# ప్రారంభం కానున్న అయ్యప్ప దీక్షలు

**-మండల దీక్షకు, మకరజ్యోతికి ప్రత్యేక ఏర్పాట్లు**

చిగురుమామిడి, అక్టోబర్ 21 (మనం న్యూస్):రాష్ట్రవ్యాప్తంగా అయ్యప్ప భక్తులు ఎంతో భక్తితో ఎదురుచూసే అయ్యప్ప దీక్షలు త్వరలో ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం ఆశ్వీయుజ మాసం కొనసాగుతుండగా, రాబోయే కార్తీక మాసం నుండి మండల దీక్షతో పాటు మకరజ్యోతి వరకు దీక్షలు కొనసాగనున్నాయి. హుస్నాబాద్ పట్టణంలోని సిద్దేశ్వర స్వామి కొండపై వెలసిన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఈ దీక్షలకు సంబంధించి ఏర్పాట్లు చేయనున్నారు. కార్తీక మాసం మొదటి రోజు నుండే భక్తులకు మాలధారణ కార్యక్రమం ప్రారంభం కానుంది.

**మండల దీక్ష – 41 రోజులు**

మండల దీక్ష అంటే 41 రోజుల పాటు కఠిన నియమాలతో సాగే దీక్ష. ఈ కాలంలో భక్తులు నల్లటి వస్త్రాలు ధరించి, రోజూ రెండు పూటలా చన్నీటి స్నానం చేస్తూ, బ్రహ్మచర్యం, నేలపై నిద్ర, సాత్విక ఆహారం వంటి నియమాలు పాటిస్తారు. మండల దీక్ష పూర్తి చేసుకున్న భక్తులు శబరిమలలో స్వామివారిని దర్శించుకుంటారు.

**మకరజ్యోతి వరకు దీక్ష:**

మండల దీక్షతో పాటు కొందరు భక్తులు మకరజ్యోతి వరకు దీక్షను కొనసాగిస్తారు. సంక్రాంతి పర్వదినాన శబరిమలలో కనిపించే మకరజ్యోతిని దర్శించుకోవడం అత్యంత పవిత్రంగా భావిస్తారు. మకరజ్యోతి దర్శనంతో దీక్ష పరిపూర్ణమవుతుందని భక్తుల నమ్మకం. హుస్నాబాద్ నియోజకవర్గంలో, కార్తీక మాసంలో మాల ధరించే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీనికి అనుగుణంగా సిద్దేశ్వర స్వామి కొండపై అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, డిసెంబర్ లో నిర్వహించే మహా పడిపూజ కార్యక్రమం, పంబా ఆరట్టు మహోత్సవం, అలాగే 41 రోజుల అన్నదాన కార్యక్రమాలకు ఆలయ కార్యనిర్వహణ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు,ఏర్పాట్లు చేయనున్నారు. ఆలయ ప్రాంగణంలో తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కార్తీక మాసం రాగానే హుస్నాబాద్ పట్టణం మొత్తం "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగనుంది.

**దీక్ష నియమ నిబంధనలను వివరించిన అర్చకులు పాలోజు భానుమూర్తి మాట్లాడుతూ..** అయ్యప్ప దీక్ష అంటే కేవలం మాల వేసుకోవడం కాదు, అది ఒక దివ్యమైన జీవన విధానం. మాల ధరించిన నాటి నుండి భక్తుడు సాక్షాత్తు అయ్యప్ప స్వరూపంగా భావించబడతాడు. అందుకే ప్రతి భక్తుడు 'స్వామి' అని పిలుచుకుంటారు" అని అన్నారు.

**దీక్ష నియమాలు:**

1. ఉదయం, సాయంత్రం చన్నీటితో స్నానం చేసి స్వామివారికి పూజ చేయాలి.
2. నల్లటి లేదా కాషాయ వస్త్రాలు మాత్రమే ధరించాలి. చెప్పులు లేకుండా నడవాలి.
3. మద్యం, మాంసాహారం, పొగాకు వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలి.
4. బ్రహ్మచర్యం పాటిస్తూ, నేలపై నిద్రించాలి.
5. అబద్ధాలు, కోపం, ద్వేషం, అసూయ వంటి చెడు గుణాలను వదిలి, సత్యం, ధర్మం పాటించాలి.
6. రోజూ స్వామి శరణు ఘోష చేయాలి, భజనల్లో పాల్గొనాలి.

"ఈ 41 రోజులు ఎవరైతే నిష్ఠతో నియమాలు పాటిస్తారో, వారికి స్వామివారి సంపూర్ణ అనుగ్రహం లభిస్తుంది. కోరిన కోరికలు నెరవేరుతాయి, కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయి" అని అర్చకులు పాలోజు భానుమూర్తి తెలిపారు.



# అమర పోలీసుల ప్రాణత్యాగం ప్రతి పోలీస్‌కు స్ఫూర్తిదాయకం

మందమర్రి, అక్టోబర్ 21:(మనం న్యూస్) విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి పోలీసుకు స్ఫూర్తిదాయకమని మందమర్రి సీఐ పర్స రమేష్ అన్నారు. బుధవారం మందమర్రి పోలీస్ సర్కిల్ పరిధిలో పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మందమర్రి సీఐ పర్స రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. "సెరిమోనియల్ గార్డ్" ద్వారా శాస్త్రోక్తంగా "తోళ్ శస్త్ర" సమర్పించి అమరవీరులకు సైనిక వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐ పర్స రమేష్ మాట్లాడుతూ దేశ రక్షణలో, ప్రజా భద్రత కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తూ, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎనలేనివని కొనియాడారు. వారి త్యాగనిరతి ప్రతి ఒక్క పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ ఐ నరేష్, కాసిపేట ఎస్ ఐ ఆంజనేయులు, దేవాపూర్ ఎస్ ఐ గంగారాం, రామకృష్ణాపూర్ ఎస్ ఐ శ్రీధర్ లతో పాటు మందమర్రి సర్కిల్ పరిధిలోని సిబ్బంది, పోలీస్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్వచ్ఛంద సేవకుడికి గౌరవ డాక్టరేట్ రావడం పట్ల చిన్ననాటి మిత్రుల హర్షం



**-శ్రీనివాస్ కు 2000-01 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఘన సన్మానం**

చిగురుమామిడి అక్టోబర్ 21 (మనం న్యూస్) : దసరా పండుగ సందర్భంగా తమ చిన్ననాటి మిత్రులందరూ ఒకచోట కలిసి సంతోషంగా గడిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సమాజానికి చేసిన విశేష సేవలను గుర్తిస్తూ తమ మిత్రుడు పత్తేం శ్రీనివాస్ కు గౌరవ డాక్టరేట్ రావడం పట్ల 2000–01 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తీవ్ర సంతోషంతో పాటు గర్వంగా ఉందన్నారు. మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన శ్రీనివాస్ తమతో పాటు చదువుకున్న స్నేహితుడని, విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత కూడా సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించడం అభినందనీయమన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు ఆయన అందించిన సహాయ సహకారాలు, వివిధ సందర్భాల్లో చేపట్టిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ఇంటర్ చదువుతున్నప్పటి నుంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా, డిగ్రీలో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతూనే జర్నలిస్టుగా సేవలందిస్తున్నారని చెప్పారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటూ, నిరంతరం సేవా పథంలో సాగుతున్న తమ మిత్రుడికి ఈ గౌరవ డాక్టరేట్ దక్కడం అత్యంత గౌరవమని పేర్కొన్నారు. ఈ పురస్కారం తమ పదవ తరగతి బ్యాచ్ కే కాకుండా, వారి ప్రాంతానికి కూడా ఎంతో గర్వకారణమని మిత్రులంతా కలిసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, మిత్రులందరినీ ఆత్మీయంగా సన్మానించుకున్నారు. అనంతరం డాక్టరేట్ అందుకున్న పత్తేం శ్రీనివాస్ ను మిత్రులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గందె సంజీవ్, బొల్లబత్తిని శ్రీనివాస్, చిట్టెంపల్లి మహేందర్, గంధం శ్రీనివాస్, తులాల శేఖర్, కక్కర్ల రమేష్, బొల్లి శ్రీనివాస్, కుంట గోపాల్, కంది రమేష్, బాకం సంతోష్, కక్కర్ల ప్రశాంత్, కక్కెర్ల మహేందర్, మెడబోయిన సాంబరాజు, పెరుగు నాగరాజు, గ్గెని శ్రీనివాస్, కర్రబత్తుల నాగరాజు, గుండెకారి మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ 29వ డివిజన్‌లో ఘనంగా శమీపూజ, రామలీలా ఉత్సవాలు






కరీంనగర్ అక్టోబర్21(మనం బ్యూరో )..నగరంలోని 29వ డివిజన్ కిసాన్ నగర్‌లో కార్పొరేటర్ సోమ్మిడి వేణు ఆధ్వర్యంలో శమీపూజ, రామలీలా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హాజరై శమీపూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. తొమ్మిది రోజులపాటు అమ్మవారి ఆశీస్సులు పొందిన ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించిన కార్పొరేటర్ సోమ్మిడి వేణును ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం శమీవృక్షానికి పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి జమ్మి పూజను ప్రారంభించారు. రాత్రి విద్యుత్ దీపాల వెలుగులు, టపాసుల మోతల మధ్య నిర్వహించిన రామలీలా కార్యక్రమం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మహిళలు బతుకమ్మ పాటలు, కోలాట గీతాలకు నృత్యాలు చేస్తూ వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కార్పొరేటర్ సోమ్మిడి వేణు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దపల్లిలో రావణ వధ

పెద్దపల్లి పల్లి, అక్టోబర్ 22(మనం న్యూస్) : పెద్దపల్లి జిల్లా దసరా పండుగను పురస్కరించుకుని రావణ వధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు చింతకుంట విజయ రమణారావు మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జమ్మి పూజ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా రావణుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ మున్సిపల్ చైర్మన్ నూగుల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు



సర్పంచులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంటలో దీపావళికి ఉచిత ఏఐ, కంప్యూటర్ శిక్షణ కేంద్రం

ఇల్లందకుంట, అక్టోబర్ 21 (మనం న్యూస్): గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని (టెక్నాలజీ) అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ఇల్లందకుంట మండల కేంద్రంలో రాబోయే దీపావళి పండుగ రోజున అత్యాధునిక కంప్యూటర్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త, యప్ టీవీ ఉ టురిటో సంస్థల వ్యవస్థాపకులు పాడి ఉదయ్ నందన్ రెడ్డి తెలిపారు. విజయదశమి పండుగ సందర్భంగా మంగళవారం ఇల్లందకుంటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...




సుమారు 18 ఏళ్ల క్రితం వీణవంక మండలంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ సెంటర్ గత 16 ఏళ్లుగా శ్రీధర్ పర్యవేక్షణలో నిరంతరాయంగా, ఎంతో విజయవంతంగా నడుస్తోందని గుర్తుచేశారు. అక్కడ శిక్షణ పొందిన ఎంతోమంది విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో స్థిరపడటం ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు.

**రాబోయే 5 ఏళ్లలో ఏఐ విప్లవం...**

తాను 1996లో సెల్యులార్ నెట్‌వర్క్స్, 2004లో వైర్‌లెస్ డేటా, ఆ తర్వాత ఓటీటీ రంగంలో పనిచేశానని, అయితే రాబోయే ఐదేళ్లలో టెక్నాలజీ రంగంలో ఊహించని మార్పులు (డిస్రప్షన్) రాబోతున్నాయని ఆయన పేర్కొన్నారు. చాట్ జీపీటీ, మెషిన్ లెర్నింగ్, జెన్ ఏఐ మరియు మనిషి కంటే వేగంగా ఆలోచించే ఏజీఐ వంటి సాంకేతికతలు ప్రపంచాన్ని శాసించబోతున్నాయని తెలిపారు. అమెరికాలోని అట్లాంటా పర్యటనలో తాను డ్రైవర్ సహాయం లేకుండా వాటంతట అవే నడిచే టెస్లా కారులో ప్రయాణించిన అనుభవాన్ని ఆయన ఈ సందర్భంగా పంచుకున్నారు. రాబోయే రోజుల్లో విద్య, వైద్యం (రోబోటిక్ సర్జరీలు), వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ఏఐ కీలకం కానుందని, కాబట్టి గ్రామీణ ప్రాంత పిల్లలకు వీటిపై ఇప్పటి నుంచే అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు.

# గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 21 (మనం న్యూస్): ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోదురు గ్రామ శివారులో ఉన్న ఎస్సారెస్పీ సబ్ కెనాల్ నీటి ప్రవాహంలో సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు.

**మృతురాలి ఆనవాళ్లు**

వయస్సు:దాదాపు 40 – 45 సంవత్సరాలు.

దుస్తులు:ఎరుపు రంగు జాకెట్టు, ఎరుపు – పసుపు రంగు పూలతో కూడిన చీర ధరించి ఉన్నారు.

మహిళ ఆచూకీ ఎవరైనా గుర్తిస్తే, లేదా ఈ వివరాలకు సంబంధించిన ఏవైనా సమాచారం తెలిస్తే వెంటనే క్రింది పోలీసు అధికారులను సంప్రదించి సహకరించాల్సిందిగా కోరుచున్నాము.

సంప్రదించవలసిన నెంబర్లు:

ఎస్సై, ఇబ్రహీంపట్నం: 8712656795

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మెట్పల్లి: 8712656819

కానిస్టేబుల్, ఇబ్రహీంపట్నం: 8712524862

ఎస్సై, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్.

# హత్యాయత్నం కేసు నమోదు.. నిందితుడు రిమాండ్ తరలింపు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 21 (మనం న్యూస్): ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పాత కక్షలను మనసులో పెట్టుకుని యువకులపై బీర్ బాటిల్‌తో హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన పిట్ల సాయికృష్ణ (21, తండ్రి: సాగర్, ముదిరాజ్) అనే వ్యక్తి, గతంలో ఉన్న గొడవలను మనసులో ఉంచుకుని అక్టోబర్ 20వ తేదీ రాత్రి సుమారు 11:00 గంటల సమయంలో అదే ప్రాంతానికి చెందిన మేడి రిత్విక్ ఏ మింటు (23, తండ్రి: రాజేందర్, గౌడ్), సుంకెం నరేష్ (23, తండ్రి: చిన్న నరసయ్య, మున్నూరు కాపు) లపై దాడి చేసేందుకు బీర్ బాటిల్‌తో వెళ్లాడు. దాడి సమయంలో మేడి రిత్విక్ తప్పించుకోగా, సుంకెం నరేష్ తలపై సాయికృష్ణ బీర్ బాటిల్‌తో బలంగా కొట్టడంతో తీవ్ర రక్తగాయమైంది. బాధితుడు సుంకెం నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడు పిట్ల సాయికృష్ణ కోసం గాలిస్తుండగా... అతను ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జమ్మి గద్దె సమీపంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో తలదాచుకున్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు, వెంటనే అక్కడకు చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పంచనామా అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# 24న ఉమ్మడి ఆదిలాబాద్ జూనియర్ బాలికల హ్యాండ్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు



మందమర్రి, అక్టోబర్ 21:(మనం న్యూస్) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ట్రైబల్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి జూనియర్ బాలికల హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు గోనే శ్యాం సుందర్ రావు, ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేశ్ తెలిపారు. బుధవారం మందమర్రిలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని హ్యాండ్‌బాల్ క్రీడపై ఆసక్తి కలిగిన బాలికల్లో ప్రతిభను వెలికితీసి, అర్హులైన క్రీడాకారిణులను ఎంపిక చేయడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. క్రీడాకారిణులు తమ నైపుణ్యం, శారీరక సామర్థ్యం, ఆటతీరును ప్రదర్శించి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందేందుకు ఈ ఎంపిక పోటీలు చక్కని వేదికగా నిలుస్తాయని అన్నారు. ఆసక్తి గల క్రీడాకారిణులు ఈ నెల 24వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు ఆసిఫాబాద్‌లోని ట్రైబల్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌కు చేరుకోవాలని సూచించారు. పోటీలకు హాజరయ్యే బాలికలు తమ వయస్సు ధ్రువీకరణ పత్రాలు, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, బోనఫైడ్ సర్టిఫికెట్, హెచ్ ఎఫ్ ఐ మూడు ఫామ్స్ తీసుకుని రావాలని కోరారు. 24న ఉదయం 9 గంటలకు హ్యాండ్ బాల్ కోచ్ సొనార్కర్ అరవింద్ కు రిపోర్టు చేయాలని కార్యదర్శి కనపర్తి రమేష్ వివరించారు. అవసరమైన ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని కోరారు. బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎంపిక పోటీల్లో పాల్గొనాలని కనపర్తి రమేష్ పిలుపునిచ్చారు.

# ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



మంథని అక్టోబర్21 (మనం న్యూస్) : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారం పోతరాజు సమ్మయ్య తల్లి వెంకటమ్మ మృతి చెందగా,పుట్ట మధుకర్ ఆమె పార్థివ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్,సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాశ్,లక్కాకుల నాగరాజు,గంధం ఆంజనేయులు, రవీందర్ ఉన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు ఉండాలి



మంథని అక్టోబర్21 (మనం న్యూస్) దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వేడుకున్నారు. దుర్గాదేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా మంథని పట్టణంలోని ముత్యాలమ్మ వాడ లో ప్రతిష్ఠించిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం దీక్షాపరులు, కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ను శాలువాతో సత్కరించారు..

# ఏఎంసీ చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ



రాయికల్, అక్టోబర్ 21 (మనం న్యూస్) : రాయికల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్‌గా కొండపల్లి రవీందర్‌రావు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి అడ్లూరి కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు, వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు స్ఫూర్తిదాయకం



సిరిసిల్ల, అక్టోబర్ 21 (మనం ప్రతినిధి) : విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. బుధవారం సిరిసిల్ల జిల్లాలోని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులోని అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా గత ఏడాది నుంచి విధి నిర్వహణలో అమరులైన 154 మంది పోలీసుల పేర్లను చదివి వినిపించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వారికి జ్ఞాపికలు అందజేశారు. అక్టోబర్ 31 వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, సైకిల్, క్యాండిల్ ర్యాలీలు, రన్, ఓపెన్ హౌస్, వ్యాసరచన, ఫొటో, వీడియో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సుందరగిరిలో హోరెత్తిన సర్కిల్ క్రికెట్ సంరంభం..!



చిగురుమామిడి, అక్టోబర్ 21 (మనం న్యూస్): : బతుకమ్మ, దసరా పండుగల సంబరాలను పురస్కరించుకొని సుందరగిరి బతుకమ్మ ఘాట్ వద్ద సోమవారం నిర్వహించిన సుందరగిరి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఊరంతా పండుగ సంబరాల్లో మునిగితే, యువత అంతా క్రికెట్ మైదానంలో హోరాహోరీగా తలపడ్డారు. చిన్నా పెద్దా అందరూ వచ్చి మ్యాచ్ లను వీక్షిస్తూ ఆటగాళ్లను ప్రోత్సహించారు. ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగ శిరీష రమణరెడ్డిని సుందరగిరి క్రికెట్ టీం సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఫైనల్ మ్యాచ్ లో వినోద్ లెవెన్ టీం అదరగొట్టి ప్రథమ విజేతగా నిలవగా, ఓజి టీం అద్భుతంగా పోరాడి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ జంగ శిరీష రమణరెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ విజేతకు రూ. 4,000 నగదు ట్రోఫీ, ద్వితీయ విజేతకు రూ. 2,000 నగదు ం ట్రోఫీలిని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సుందరగిరి క్రికెట్ టీం సభ్యులు గందె సాయినాథ్, వినోద్, సాగర్, లడ్డు, రమేష్, మహేష్, సతీష్ బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ జంగ శిరీష రమణరెడ్డి మాట్లాడుతూ...

“బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఇలా యువత అంతా కలిసి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. గెలుపోటములు సహజం, కానీ క్రీడా స్ఫూర్తితో ఆడటం ముఖ్యం. ఇలాంటి ఆటలు యువతలో ఐక్యతను, ఉత్సాహాన్ని పెంచుతాయి. గ్రామ యువత ఎప్పుడు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసినా నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. విజేతలకు నా అభినందనలు” అని అన్నారు.

# ఎంపీ వంశీకృష్ణను దసరా ఉత్సవాలకు ఆహ్వానించకపోవడం అవమానకరం



పెద్దపల్లి అక్టోబర్ 21: మనం న్యూస్. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవాలకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణను ముందస్తుగా ఆహ్వానించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ ఎన్ఎస్‌యూఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ ఆరోపించారు. ప్రజాప్రతినిధులకు ఇవ్వాల్సిన ప్రోటోకాల్‌ను పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 20న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రూ.12 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్వహించిన జమ్మి పూజ, రావణ దహన కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ దగ్గరుండి పర్యవేక్షించినప్పటికీ, పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణను ఆహ్వానించకపోవడం విచారకరమని సునీల్ గౌడ్ పేర్కొన్నారు. ఎంపీని ఉద్దేశపూర్వకంగానే కార్యక్రమానికి దూరంగా ఉంచారని, దీని వెనుక కుల వివక్ష కోణం ఉందని ఆయన ఆరోపించారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేస్తూ, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు తీసుకురావడంలో ఎంపీ వంశీకృష్ణ తన వంతు పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అలాంటి ప్రజాప్రతినిధిని ప్రభుత్వ అధికారిక కార్యక్రమానికి ఆహ్వానించకపోవడం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే ఎంపీని దసరా ఉత్సవాలకు ఆహ్వానించలేదని సునీల్ గౌడ్ ఆరోపించారు. ఈ ఘటనపై మున్సిపల్ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పార్లమెంటరీ ప్రోటోకాల్ విభాగానికి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతామని తెలిపారు. ఎంపీని కులం పేరుతో వివక్షకు గురిచేశారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు తగిన ప్రోటోకాల్ కల్పించాలని, ఎలాంటి వివక్షకు తావులేకుండా అధికారులు వ్యవహరించాలని బండారి సునీల్ గౌడ్ కోరారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు కష్టాలు!.

**రైస్ మిల్లుల వద్ద తరుగు పేరుతో కోతలు.. అధికారుల పర్యవేక్షణ ఏది.?**

**రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతుల ఆగ్రహం.. రెండు రోజులుగా క్వింటాల్‌కు రూ.200 నుంచి రూ.300 వరకు ధర తగ్గిస్తున్నారంటూ ఆరోపణలు**

**ముస్తాబాద్ మండలంలో ధాన్యం కొనుగోళ్లపై తీవ్ర అసంతృప్తి**

**ఉన్నతాధికారులు స్పందించాలని రైతుల డిమాండ్**




సిరిసిల్ల అక్టోబర్ 21 (మనం ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునే సమయంలో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లుల వద్ద జరుగుతున్న వ్యవహారాలపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముస్తాబాద్ మండలంలో ఓ రైస్ మిల్ యజమాని క్వింటాలుకు ఒక ధర ప్రకారం కొనుగోలు చేసి గత రెండు రోజులుగా వరి ధాన్యానికి క్వింటాల్‌కు సుమారు రూ.200 నుంచి రూ.300 వరకు తగ్గించి ధర నిర్ణయిస్తున్నారంటూ రైతులు, గ్రామస్తులు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు రైతులు రైస్ మిల్ వద్ద ఆందోళనకు దిగారు. దీంతో తమకు తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ధాన్యం కొనుగోళ్లలో ఏమి జరుగుతోంది?**

ప్రభుత్వానికి సరఫరా చేసే బియ్యం కోసం ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న నేపథ్యంలో, రైతుల నుంచి ధాన్యం సేకరించే ప్రక్రియలో నిబంధనలు పాటిస్తున్నారా.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ధాన్యం నాణ్యత, తేమ శాతం వంటి అంశాల పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారా.? అన్న అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. సిరిసిల్ల జిల్లాలోని కొన్ని రైస్ మిల్లర్లు యజమాన్యులు ప్రభుత్వానికి డిఫాల్ట్ కింద ఎస్సేలు బాకీ ఉన్న విషయం తెలిసిందే. ప్రభుత్వం తీసుకున్న కఠినమైన నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుంది. డిఫాల్టర్ ప్రభుత్వానికి బాకీ ఉన్న రైస్మిల్లాల ఆస్తులు జప్తి చేయడం లాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంది. సిరిసిల్ల జిల్లాలో రైస్ మిల్లర్లు గతంలో రైస్ మిల్లర్లకు ఇచ్చిన వారి ధాన్యాన్ని అమ్ముకొని ప్రైవేటు ఆస్తులు ఎసెట్లు కొనుగోలు చేసినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైస్ మిల్లర్ల బాకీలను ఎలా వసూలు చేసే ప్రక్రియలో అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. దానికోసమే రైస్ మిల్లర్ల యజమాన్యులు పథకం ప్రకారం వర్షాకాలం రైతులకు వరి ధాన్యం కోతకు వచ్చిన విషయం తెలిసిందే. ఇదే అదనగా భావించిన రైస్ మిల్లర్ల యాజమాన్యాలు ఊపిరి పీల్చుకున్న అంత పని అయింది. ఎలినో ప్రభావం అంటూ పక్క రాష్ట్రాల నుంచి వచ్చి కొనుగోలు చేస్తున్నారని ఆరోపణలు వార్తలు వినిపియడంతో సుమారుగా వరి ధాన్యానికి మూడు వేల పైచిలుకు పెట్టి రైస్ మిల్లర్లు వరి ధాన్యాన్ని సన్నారకాన్ని కొనుగోలు చేశారు. రెండు రోజులుగా రూ.200 నుంచి రూ.300 వరకు ధర తగ్గిస్తే తమ ఆదాయంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన చెందుతున్నారు.

**గంటల తరబడి నిరీక్షణ.. రైతుల్లో ఆగ్రహం**

ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని, సరైన ధర నిర్ణయించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా ధరలు తగ్గిస్తే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రైస్ మిల్లుల వద్ద పరిస్థితిని అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏది?**

రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన సంబంధిత శాఖల అధికారులు ఎక్కడ ఉన్నారంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు న్యాయమైన ధర అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కోతలు విధిస్తున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి.**

సిరిసిల్ల జిల్లాలోని ధాన్యం కొనుగోళ్లపై వస్తున్న ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత అధికారులు రైస్ మిల్లులను తనిఖీ చేసి, ధాన్యం నాణ్యత, తేమ శాతం, ధరల నిర్ణయం, తరుగు వివరాలను పరిశీలించాలని కోరుతున్నారు. రైతులకు జరుగుతున్న నష్టంపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందడం ప్రభుత్వ బాధ్యత. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత లేకపోతే అన్నదాతకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, రైతుల సమస్యలను పరిష్కరిస్తారా? అనే ప్రశ్నలు రైతుల్లో చర్చనీయాంశంగా మారాయి.



# ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శమీ వృక్ష పూజ



ఇల్లందకుంట అక్టోబర్ 21 (మనం న్యూస్):అపర అయోధ్యగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో దసరా పండుగను పురస్కరించుకొని బుధవారం శమీ వృక్ష పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.హిందూ సంప్రదాయంలో శమీ వృక్ష పూజకు విశేష ప్రాధాన్యత ఉంది. విజయదశమి రోజున శమీ వృక్షాన్ని పూజించడం వల్ల విజయం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండుగను జరుపుకుంటారు.

# లస్మన్నపల్లిలో ఘనంగా దుర్గమాత నిమజ్జన శోభయాత్ర



సైదాపూర్ అక్టోబర్ 21( మనం న్యూస్) : సైదాపూర్ మండలం లస్మన్నపల్లి గ్రా మంలో మాల సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శోభయాత్రను బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భవానీ మాలదారులు మాల సంఘం కమిటీ సభ్యులు పూజారి శేషం వెంకటరమణాచార్యులుపూజలు చేసి నైవేద్యం సమర్పించారు , అనంతరం మాల సంఘం కమిటీ సభ్యులు దుర్గామాతను గంగమ్మ ఒడిలోకి సాగనంపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనరావుపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

సిరిసిల్ల అక్టోబర్ 21 (మనం ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొనరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది పనితీరు, నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు.ప్రజా సమస్యలపై పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. డయల్ 112కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలవాలని సూచించారు.ఈ తనిఖీలో సీఐ రవికుమార్, ఎస్ఐ రామ్మోహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

